## నాణ్యమైన విద్యను అందించండి

-మొదటిపేజీ తరువాయి

నాణ్యమైన విద్యకు సంబంధించిన లక్ష్యాల పట్ల దీనికున్న నిబద్ధత, సమ్మిళిత మరియు సమానత్వ అభివృద్ధి పట్ల బాధ్యతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఒక శ్రేష్ఠతా కేంద్రంగా ఆవిర్భవించి, 2047 నాటికి వికసిత్ భారత్ దార్శనికత సాకారానికి గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

– పట్టభద్రులైన విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ, ఈ స్నాతకోత్సవం వారి సంవత్సరాల అంకితభావం, పట్టుదల మరియు కఠోర శ్రమకు పరాకాష్ట అని అన్నారు. వారు కలలతో విశ్వవిద్యాలయంలో ప్రవేశించారు, మరియు ఈ రోజు వారు జ్ఞానం, ఆత్మవిశ్వాసం మరియు వారికి కొత్త అవకాశాల తలుపులు తెరిచే డిగ్రీతో బయటకు వెళుతున్నారు.

– విద్యార్థుల విజయం వారి సొంత కఠోర శ్రమ ఫలితమే అయినప్పటికీ, అది వారి తల్లిదండ్రుల త్యాగాలు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు సమాజ మద్దతుతో కూడా రూపుదిద్దుకుందని రాష్ట్రపతి అన్నారు. అందువల్ల, సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. వారు ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా, ఆవిష్కరణలను నడిపించే శాస్త్రవేత్తలుగా, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులుగా, లేదా సమాజ సేవ చేసే దాతలుగా మారినా, వారి విద్య అణగారిన వర్గాలకు బలంగా మారాలి. – సాంకేతిక పురోగతులు ప్రతి రంగాన్ని మారుస్తున్నాయని రాష్ట్రపతి అన్నారు. ఇంత వేగంగా మారుతున్న ప్రపంచంలో, డిగ్రీ సంపాదించడంతో చదువు ముగిసిపోకూడదు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు నిరంతరం అనుగుణంగా మారే తపన విద్యార్థులకు గొప్ప బలాలలో ఒకటిగా ఉంటుంది. కొత్త ఆలోచనలను అన్వేషించడానికి, కొత్త జ్ఞానాన్ని సంపాదించడానికి ధైర్యాన్ని పెంపొందించుకోవాలని ఆమె వారికి సూచించారు.

– నేర్చుకోవాలనే తపన, పట్టుదల, నూతన ఆవిష్కరణలు చేసే మన యువత మన అమూల్యమైన జాతీయ సంపద అని రాష్ట్రపతి అన్నారు. తమ జ్ఞానాన్ని సృజనాత్మకత, పట్టుదల, బాధ్యతా భావంతో మేళవించడం ద్వారా, మన యువత సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని, మరింత సమ్మిళిత, సుసంపన్నమైన భారతదేశ నిర్మాణానికి దోహదపడగలరు.

– నైతిక విలువలను అలవర్చుకోవడం విద్యార్థులకు ఎంతో సహాయపడుతుందని రాష్ట్రపతి చెప్పారు. నిజాయితీ, కరుణ, సానుభూతి, ప్రకృతి పట్ల గౌరవం అనేవి కేవలం ఉన్నతమైన నైతిక ఆదర్శాలు మాత్రమే కాదని, అవి సంపూర్ణ అభివృద్ధికి పునాదులని ఆమె అన్నారు. ఈ గుణాలు వారి జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి, సమాజానికి, దేశానికి అర్థవంతంగా తోడ్పడటానికి వీలు కల్పిస్తాయి.

– మన యువత యొక్క శక్తి, ప్రతిభ, నిబద్ధత ద్వారా మాత్రమే వికసిత భారత్ దార్శనికతను సాకారం చేసుకోగలమని రాష్ట్రపతి అన్నారు. వారు ఏ మార్గాన్ని ఎంచుకున్నా, అంకితభావంతో, నిజాయితీతో శ్రేష్ఠతను సాధించాలి అని అన్నారు.

– ఈ కార్యక్రమంలో భాగంగా గోల్డ్ మెడల్ సాధించిన కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు గోల్డ్ మెడల్ లను భారత రాష్ట్రపతి గారు బహుకరించారు. అంతకుముందు భారత రాష్ట్రపతి ని, రాష్ట్ర గవర్నర్ గారిని, మంత్రివర్యులు నారా లోకేశ్ ని, మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ని ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ.కోరి శాలువా కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు.

– ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, ఆయా శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా దుర్వినియోగంపై పవన్ హెచ్చరిక..

-మొదటిపేజీ తరువాయి

స్వాగతిస్తుందని చెప్పారు. సైబర్ వేధింపులు, పరువు ప్రతిష్ఠలను దెబ్బతీసే చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ పేర్కొన్నారు. నేరస్థులకు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఇందుకోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బాధితులు ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై బీఎన్ఎస్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెరుగుతున్న రౌడీయిజం, గుండాయిజం

**వికారాబాద్ :** వికారాబాద్ నియోజకవర్గంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రౌడీయిజం, గుండాయిజం పెరిగిపోతోందంటూ స్థానిక బిజెపి నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల కరీంపూర్ గేట్ సమీపంలో జరిగిన ఒక ఘటనను గురించి, గ్రామానికి సర్పంచ్‌గా ఉన్న బీర్ల రాజు పైనే కొందరు రౌడీ షీటర్లు కత్తులతో దాడికి తెగబడ్డారని బిజెపి నాయకుడు ఆరోపించారు. బాధిత సర్పంచ్ బీర్ల రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు కొందరు పాత వీడియోలను అడ్డం పెట్టుకుని మండల నాయకులపై ఒత్తిడి తెస్తున్నారని, తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించేందుకు కుట్రలు పన్నారని ఆరోపించారు. అంతేకాకుండా, తాను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన సమయంలో కూడా కాంగ్రెస్ నాయకుల నుంచి పోలీసులకు ఫోన్ కాల్స్ వస్తూనే ఉన్నాయని, దీనివల్ల పోలీసులు తన ఫిర్యాదును సక్రమంగా తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు.?తనపై జరిగిన దాడిని తారుమారు చేసి, తానే కత్తులు తెచ్చినట్లుగా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి రౌడీలను, గుండాలను ప్రోత్సహిస్తే అది ఆ పార్టీకే నష్టమని ఆయన హెచ్చరించారు.

## 64 ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే క్లియర్ చేయాలి.. విద్యార్థుల ఆందోళన!

**హైదరాబాద్ :** తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.8 వేల కోట్ల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త కళాశాలల బహిష్కరణ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభించిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం తెలిపారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు గుజ్జ సత్యం అధ్యక్షతన నిర్వహించిన ఈ ఆందోళనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొని ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కొత్తపేట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది ప్రభుత్వ దయాదాక్షిణ్యం కాదని, రాజ్యాంగబద్ధమైన విద్యా అవకాశాలను కల్పించే సామాజిక న్యాయ పథకమని స్పష్టం చేశారు. వేలాది మంది పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థుల భవిష్యత్తు ఈ పథకంపై ఆధారపడి ఉందని, అయినప్పటికీ ప్రభుత్వం నిధుల విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత బాధాకరమన్నారు.ఇప్పటికే కళాశాలలకు వేల కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోవడంతో అనేక విద్యాసంస్థలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని, మరోవైపు విద్యార్థులు ఫీజుల పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను హక్కుగా గుర్తించిన ప్రభుత్వం, అదే హక్కు అమలులో మాత్రం వెనుకడుగు వేయడం విరుద్ధమైన వైఖరని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన చర్యలు విద్యార్థుల్లో నెలకొన్న

# ఇన్నోవేషన్, టెక్నాలజీ గమ్యస్థానంగా ఏపీ!

-మొదటిపేజీ తరువాయి

నిండిన ఈ సభను చూస్తున్నప్పుడు... నాకు కేవలం పట్టాలు స్వీకరిస్తున్న విద్యార్థులు మాత్రమే కనిపించడం లేదు. భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సిద్ధంగా ఉన్న ఒక తరం కనిపిస్తోంది. ప్రతి తరానికీ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. భవిష్యత్తును నిర్మించే అవకాశం ఈ తరానికి లభించింది. ఇది మీ సమయం, ఇది మీకు లభించిన గొప్ప అవకాశం. మీ నేపథ్యం మీ భవిష్యత్తును నిర్ణయించేలా ఎప్పుడూ అనుమతించకండి. మీ కలలు, మీ కఠోర శ్రమ, మీ వ్యక్తిత్వం... ఇవే మీరు ఎవరన్నదానిని నిర్వచించేలా చూసుకోండి.



**ముర్ము జీవితం... స్ఫూర్తిదాయకం**

ఈరోజు గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారితో కలిసి ఇక్కడ కూర్చునే భాగ్యం మనకు దక్కింది. ఆమె జీవితం కేవలం తరగతి గదిలో నేర్వలేని ఒక పాఠం. ఆమె ఒక చిన్న గిరిజన గ్రామంలో జన్మించారు. చాలా మందిలాగే కుంగదీసే వ్యక్తిగత విషాదాలను ఆమె ఎదుర్కొన్నారు. అయినా ఆమె ఎన్నడూ విశ్వాసం కోల్పోలేదు... సేవ చేయడం ఆపలేదు... ముందుకు సాగడం ఆపలేదు. ఒక ఉపాధ్యాయురాలిగా... ఒక శాసనసభ్యురాలిగా... ఒక గవర్నర్‌గా... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా మన ముందున్నారు. ఆమె ప్రయాణం ప్రతి యువ విద్యార్థికి ఒక సత్యాన్ని చెబుతుంది... మీ ప్రారంభం మీ గమ్యాన్ని నిర్ణయించదు. మీ ధైర్యమే నిర్ణయిస్తుంది. భారత రాష్ట్రపతి ఒక చిన్న గిరిజన గ్రామం నుండి రాష్ట్రపతి భవన్‌కు ఎదగగలిగితే... మీ విద్య మీకు ఏమి సాధించడంలో సహాయపడుతుందో ఊహించండి. మేడమ్ జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది.

**తొలి బ్యాచ్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది**

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవానికి హాజరవ్వడం నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ప్రతి స్నాతకోత్సవం ప్రత్యేకమైనదే... కానీ మొదటి స్నాతకోత్సవం ఎప్పటికీ చారిత్రాత్మకమైనది. ప్రతి సంవత్సరం డిగ్రీలు ప్రదానం చేస్తారు... కానీ చరిత్ర ఒక్కసారే లిఖించబడుతుంది. రాబోయే సంవత్సరాలలో ఈ విశ్వవిద్యాలయం నుండి వేలాది మంది విద్యార్థులు పట్టభద్రులవుతారు. కానీ కేవలం ఒకే ఒక్క బ్యాచ్ మాత్రమే ఎప్పటికీ గుర్తుండిపోతుంది... అదే మొదటి బ్యాచ్. ఆ గౌరవం... ఆ వారసత్వం... మీకే చెందుతుంది. ప్రతి పట్టభద్రుడికి, ప్రతి స్వర్ణ పతక విజేతకు నా హృదయపూర్వక అభినందనలు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ కేవలం ఒక విద్యా ప్రాంగణం మాత్రమే కాదు, అదొక హామీ. నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి యువ మేధస్సుకు కలలు కనే, నేర్చుకునే, విజయం సాధించే అవకాశం దక్కాలన్న హామీ అది. నేడు... ఇక్కడ కూర్చున్న ప్రతి పట్టభద్రుడి రూపంలో ఆ హామీ కళ్ల ముందు సాక్షాత్కరిస్తోంది.

**మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ గమ్యస్థానంగా ఏపి**

ప్రపంచం మునుపెన్నడూ లేనంత వేగంగా మారుతోంది. కొత్త టెక్నాలజీ రూపాంతరం చెందుతూనే ఉంటుంది. కానీ పోటీతత్వ ప్రయోజనం కేవలం సాంకేతికత మాత్రమే కాదు. అది ఎల్లప్పుడూ జిజ్ఞాస, సృజనాత్మకత, ధైర్యం, నిరంతరం నేర్చుకోవాలనే తపనతో కూడుకుని ఉంటుంది. నిరంతరం నేర్చుకుంటూ, పరిస్థితులకు అనుగుణంగా మారుతూ, మార్పునకు నాయకత్వం వహించే ధైర్యవంతులదే భవిష్యత్తు. ఎందుకంటే భవిష్యత్తు టెక్నాలజీని ప్రతిఘటించేవారిది కాదు, దానిని నేర్చుకుని, పరిస్థితులకు అనుగుణంగా మారి, నూతన ఆవిష్కరణలు చేసేవారిదే. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చైతన్యవంతమైన నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ రంగాలకు గమ్యస్థానంగా మారుతోంది. యువ భారతీయులకు ఇది ఎంతో ఉత్సాహభరితమైన సమయం ఇది. సాంకేతికత, తయారీ, పరిశోధన, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమ వంటి రంగాల్లో కొత్త అవకాశాలు ఆవిర్భవిస్తున్నాయి.

**అవకాశాలు సృష్టించే వారు కావాలి**

నేటి ప్రపంచానికి అవకాశాల కోసం ఎదురుచూసే వారు అవసరం లేదు. అవకాశాలను సృష్టించే వారు కావాలి. కేవలం ఉద్యోగార్థులుగా ఉండాలని ఆశించవద్దు. ఉద్యోగ సృష్టికర్తలుగా మారండి. సంస్థలను నిర్మించండి. ఆవిష్కరణలను నిర్మించండి. పరిష్కారాలను రూపొందించండి. ఇతరుల్లో ఆశను నింపండి. ఎప్పుడూ సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకునే వారికి విజయం దక్కదు. కఠినమైన మార్గాన్ని ఎంచుకునే ధైర్యం ఉన్నవారికే విజయం లభిస్తుంది. తక్కువ మంది ప్రయాణించే మార్గమే తరచుగా అద్భుతమైన విజయానికి దారితీస్తుంది. కొత్త విషయాలను అన్వేషించే ఆసక్తి పెంపొందించుకోండి. విఫలమైనా తట్టుకునే ధైర్యం, మళ్లీ పుంజుకునేంత దృఢ సంకల్పం కలిగి ఉండండి. గుర్తుంచుకోండి... పట్టభద్రుల వేడుకతో (ఏశీఅజశీఛ్ఖఅశీఅ) విద్య ముగిసిపోదు. అది జీవితకాల అభ్యాసానికి నాంది పలుకుతుంది.

**యూనివర్సిటీ గర్వపడే స్థాయికి ఎదగండి**

ఈ రోజు మీరు ఈ ప్రాంగణం నుండి వెళుతున్నప్పుడు మీ విజ్ఞానాన్ని (నిఅశీషశ్రీవసస్త్రవ) ఆత్మవిశ్వాసంతో, మీ విలువలను వినయంతో, మీ కలలను ధైర్యంతో ముందుకు తీసుకువెళ్ళండి. జీవితంలో ఎక్కువ మంది ప్రయాణించని మార్గాన్ని ఎంచుకోవడానికి ఎప్పుడూ భయపడకండి. ఎందుకంటే గొప్ప విజయాలు సమూహాలను అనుసరించడం వల్ల రావు. దానికి నాయకత్వం వహించే ధైర్యంతోనే వస్తాయి. మీ కుటుంబం గర్వపడేలా చేసే వృత్తిని ఎంచుకోండి. మీ విశ్వవిద్యాలయానికి గర్వకారణమయ్యే వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోండి. భారతదేశం గర్వపడేలా ఒక గొప్ప వారసత్వాన్ని సృష్టించండి. ఎందుకంటే, పట్టభద్రులయ్యే మొదటి బ్యాచ్ కేవలం డిగ్రీలను మాత్రమే పొందదు. అది మీ తర్వాత వచ్చే ప్రతి తరానికీ స్ఫూర్తినిస్తుంది. మీ అందరికీ అభినందనలు. కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టండి... కేవలం జీవనోపాధి కోసం మాత్రమే కాదు... అవకాశాలను సృష్టించడానికి... సమస్యలను పరిష్కరించడానికి... ఈ ప్రపంచాన్ని మీరు చూసిన దానికంటే మెరుగైనదిగా తీర్చిదిద్దడానికి కార్యోన్ముఖులు కావాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ శంకర్ ఆచార్య, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ఏ కోరి తదితరులు హాజరయ్యారు.

# రేవంత్ రెడ్డిపై విషప్రచారం మానుకోవాలి

## కాంగ్రెస్ నాయకులు.. రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్

**సూర్యాపేట జిల్లా :** నల్గొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ప్రజల నుంచి లభించిన విశేష ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నల్గొండ సభ విజయవంతం కావడంతో రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకత్వం భయాందోళనకు గురైందన్నారు. అందుకే ప్రజల దృష్టి మరల్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రిని విమర్శించే ముందు తన రాజకీయ చరిత్రను పరిశీలించుకోవాలని సూచించారు. తన హయాంలో మట్టి మాఫియా, ఇసుక మాఫియాలకు అండగా నిలిచి కోట్ల రూపాయల దోపిడీ జరిగిందనే ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, పోలీసు శాఖ అధికారుల నుంచి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు.దళిత బంధు పథకం అమలులో లబ్ధిదారుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలను ప్రజలు మర్చిపోలేదని పేర్కొంటూ, ఆ ఆరోపణలు అసత్యమైతే బహిరంగంగా సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. వైన్ షాపుల కేటాయింపుల్లో బినామీల ద్వారా సిండికేట్‌లు ఏర్పాటు చేసి భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై కూడా మాజీ ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు.కోదాడ ఖమ్మం క్రాస్‌రోడ్డు వద్ద కోట్ల రూపాయల విలువైన ఆస్తి కబ్జా



ఆరోపణలపై కూడా బొల్లం మల్లయ్య యాదవ్ ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఇతరులపై విమర్శలు చేసే ముందు తనపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వాలని అన్నారు. తన హయాంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికలు, ఎంపీపీ, సొసైటీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షుల నియామకాల కోసం డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం కేసీఆర్, కేటీఆర్ వద్ద ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రజలకు వెల్లడించే ధైర్యం మాజీ ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. ఇతరులపై ఆరోపణలు చేసే ముందు తన రాజకీయ ప్రయాణానికి సంబంధించిన వాస్తవాలను ప్రజలకు చెప్పాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకున్నారని చేస్తున్న ఆరోపణలకు ఒక్క ఆధారం కూడా లేదని పేర్కొన్న వారు, నిజంగా ఆధారాలు ఉంటే ప్రజల ముందుకు తీసుకురావాలని, లేకపోతే అబద్ధపు ప్రచారాన్ని వెంటనే నిలిపివేసి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలతో రాజకీయాలు చేసే బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ అన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగానూ, చట్టపరంగానూ గట్టిగా ఎదుర్కొంటుందని వారు స్పష్టం చేశారు.

## గజ్వేల్ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిపి రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట :** గజ్వేల్ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సిపి రష్మీ పెరుమాళ్ మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో కల్పించిన సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను సిపి పరిశీలించారు.అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి, కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై సూచనలు చేశారు. పోలీస్ కార్యాలయాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటంతో పాటు, సిబ్బందికి అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన సిపి. సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను సందర్శించాలని , సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సిఐ రవిరాజు కి సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని,అదేవిధంగా సిద్దిపేట సురక్ష నేత్ర లో భాగంగా సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ

# అనంతలోపింఛన్ల పంపిణీ

- దేశంలో ఏపీ టాప్..ఎమ్మెల్యే దగ్గుపాటి
- 42, 36వ డివిజన్లలో ఎంపీ అంబికాతో కలిసి పింఛన్ల పంపిణీ





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 1:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో పింఛన్ల పంపిణీ జరుగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. 6వ రోడ్డు లోని ముత్యాలమ్మ గుడి వద్ద, 36వ డివిజన్ శ్రీనగర్ కాలనిలో ఆయన ఇంటింటికీ వెళ్తూ లబ్ధిదారులను కలుసుకున్నారు. వారికి పింఛన్లు అందజేస్తూ.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పింఛన్లు అందుకునే ప్రతి ఒక్కరి కళ్లలో ఈ రోజు ఆనందం కనిపిస్తోందన్నారు. గతంలో ఎప్పుడు పింఛన్లు అందిస్తారో తెలిసేది కాదని.. ఇప్పుడు అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్న పింఛన్లు క్రమం తప్పకుండా అందిస్తున్నామని.. 1వ తేది ఆదివారం వస్తే ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ జరుగుతోందన్నారు. తొలి రోజే 95శాతం మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. జగన్ రెడ్డి 10లక్షల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపోయాడన్నారు. సీఎం చంద్రబాబు తన అనుభవంతో రెండేళ్లలోనే గాడిలో పెట్టారని.. అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచారన్నారు. జిల్లాలో ప్రతి నెల రూ.124కోట్లు పింఛన్లు అందిస్తున్నామని.. అర్బన్ లో 22వేల మందికి రూ.12కోట్ల పింఛన్ల కోసం వెచ్చిస్తున్నారన్నారు. ఏడాదికి 30వేల కోట్లు పింఛన్ల కోసమే బడ్జెట్ కేటాయిస్తున్నారన్నారు. ఓ వైపు సంక్షేమం, ఇంకో వైపు అభివృద్ధి సమానంగా జరుగుతోందన్నారు. రాష్ట్రానికి 25లక్షల కోట్ల పెట్టుబడులు, 20లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25శాతం పెట్టుబడులు ఏపీకే వస్తున్నాయని.. ఇది సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వలనే జరుగుతోందన్నారు. పుట్టపర్తి ప్రాంతంలో 5వ జనరేషన్ యుద్ధవిమానాల తయారీ పరిశ్రమ వచ్చిందంటే అది ఉమ్మడి అనంతపురం జిల్లాకే గర్వకారణమన్నారు. అర్బన్ నియోజకవర్గంలో ఈ రెండేళ్లలో రోడ్లు, డ్రైనేజీలు వంటి వాటికి రూ.200కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకునుగుణంగా.. నూతన డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. రూ.160కోట్ల అధునాత డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంసాభివృద్ధి శాఖ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు రాజారావు, ఓంకార్ రెడ్డి, సరిపూటి రమణ, చేపల హరి, తొండపురాటి రమేష్, సాకే లక్ష్మీనరసింహ, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు ఇస్మాయిల్, నియాజ్ అహ్మద్, సింగవరం రవి, మణి రవి వాల్మీకి, నెట్టెం బాలకృష్ణ, హర్షదుల్లా, దబ్బర కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనుల్లో ఎదురవుతున్న సమస్యలు ..



**అంకుశం న్యూస్, అనంతపురం,జూన్ : 1:** వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనుల్లో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, తరిమెల గ్రామ పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప సార్ గారికి వినతిపత్రం సమర్పిస్తూ..,. వ్యవసాయ రంగం సంక్షోభంలో కోరుకపోవడం యాంత్రికరణ పెరగడంతో గ్రామీణ పేదలకు పనులు తగ్గిపోయాయి తమ ఆదాయాల కంటే ఖర్చులు పెరిగి అప్పుల పాలవుతున్నారు విధులేని స్థితిలో పేదల పొట్ట చేత పట్టుకొని వలసలు పోతున్నారు ఈ స్థితిలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదలకు పెద్ద ఆసరాగా ఉంది కేంద్ర ప్రభుత్వం పాత చట్టాన్ని రద్దు చేసి కొత్త తెచ్చిన విబిజి రాంజీ పథకం పేదల పొట్ట కొట్టేలా ఉంది. గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని పేరు మార్చి 125 రోజులకు పెంచాలని గొప్పలు చెప్పిన ప్రభుత్వం రోజులు పెంచింది కానీ భారీగా నిధులు తగ్గించి గత చట్టంలో ఉన్న గ్యారెంటీని రద్దు చేసింది కేంద్ర ప్రతి ఏడాది 90% అంటే సుమారు 9000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం 10% అంటే 1000 కోట్లు మన రాష్ట్రానికి కేటాయించేది కొత్త చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ 40 శాతం అంటే 4000 కోట్లు కేటాయిస్తేనే కేంద్రం 6000 కోట్లు ఇస్తామని చెప్పింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉపాధి హామీకి ఇవ్వడానికి 4000 కోట్లు మా దగ్గర లేవని చెప్పడంతో కేంద్రం కూడా నిధులు ఇవ్వలేదు ఫలితంగా చట్టం చట్టబండలయ్యే స్థితి దాపురించింది. గతంలో మాన్యువల్ గా మాస్టర్ వేసే స్థానంలో ఫేస్ ఆఫ్ తెచ్చారు దీనివల్ల కొన్నిచోట్ల నెట్ సౌకర్యం లేక గంటల తరబడి హాజరు పడక పేదల పని ప్రదేశాల నుండి ఉసురుమంటూ ఇంటికి తిరిగి వస్తున్నారు తక్షణమే దీనిని రద్దు చేసి అడిగిన ప్రతి పేదవానికి పని కల్పించాలని కోరుతున్నాము. పాత చట్టాన్ని పునరుద్ధరించి ఉపాధి హామీ పనిలో గతంలో ఇచ్చిన ప్రోత్సాహాలు కల్పించాలని మనవి చేస్తున్నాము వేసవి కాలంలో నేల గట్టిగా ఉండి గడ్డపార భూమిలో సరిగా దిగదు అందుకుగాను గతంలో సమ్మర్ ఆల్వేస్ ఇచ్చారు. దాని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము సంవత్సరాల తరబడి పనిముట్లు ఇవ్వడం లేదు టెంట్లు మెడికల్ కిట్లు ఫ్లేస్ లు లేవు మజ్జిగ గడ్డపారు 10నకు ఇచ్చా అమౌంట్ లేదు ఐదు కిలోమీటర్ల దాటి ఆటో చార్జీలు ఇచ్చేవారు ఇవి అన్ని పునరుద్ధరించాలని కోరుతున్నాము కరువు కాలంలో కష్టజీవులు కడుపు నింపేందుకు తెచ్చిన ఈ చట్టం నిర్వహణ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తున్నాయి వ్యవసాయ పనులు లేని కాలంలో పేదలకు పెద్ద ఆసరాగా ఉన్న ఈ చట్టం పునరుద్యోగించాలని మనవి చేస్తున్నాము.

**డిమాండ్స్...** ఉపాధి హామీకి మన రాష్ట్రానికి 10000 కోట్లు కేంద్రం నిధులు కేటాయించాలి సమ్మర్ ఆల్వేస్ కొనసాగించాలి మంచినీళ్లు మజ్జిగ సౌకర్యం కల్పించాలి 30 రోజులు పని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు ప్రతి గ్రూప్ కి తింటూ మెడికల్ కిట్లు ఇవ్వాలి వేతనదారులు ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల ఎక్స్గ్రేసి ఇవ్వాలి. కెసిఆర్ రద్దు చేయాలని రెండు పూటలా పని పద్ధతి రద్దు చేయాలి. కుటుంబానికి 2500 రోజులు పని కల్పిస్తూ రోజుకు 700 రూపాయలు వేతనం వల్ల అవినీతిని అరికట్టాలి పని ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి పాత బకాయిలు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి సచివాలయ గ్రామ స్వచ్ఛ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించారు వారు కనీస వేతనం 26,000 అమలు చేయాలని తెలియజేస్తున్నాం . పాల్గొన్నవారు.... కుళ్లాయప్ప లక్ష్మీనారాయణ. భూషణ నాగరాజు రామాంజనేయులు లక్ష్మీపతి. సుంకన్న రామకృష్ణ లక్ష్మీపతి లాల్ స్వామి ఆంజనేయులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఖాతాదారుల సేవలో ధర్మవరం కరూర్ వైశ్యా బ్యాంకు...

- బ్రాంచ్ మేనేజర్ కె. సతీష్ కుమార్



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 1:** ధర్మవరం చేనేత నిలయం లో ఏర్పాటు చేసిన కరూర్ వైశ్యా బ్యాంకు శాఖ ఇప్పటికి 51సంవత్సరాలకు చేరుకుందని ధర్మవరం కరూర్ వైశ్య బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ కె. సతీష్ కుమార్ పేర్కొన్నారు.బ్యాంకు వ్యవస్థాపకులు ఎం ఏ వెంకట రామ చెట్టియర్, అతి కృష్ణ చెట్టియార్ లకు ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం జులై ఒకటో తేదీ తమ బ్యాంకు వార్షికోత్సవశీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం పట్టు చేనేత పరిశ్రమ నిలయం ఇక్కడి చేనేత పరిశ్రమ కు తమ బ్యాంకు ప్రోత్సాహక రుణాలు అంద జేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం బ్యాంకు ప్రగతి రూ 416 కోట్లకు చేరుకుందని వివిధ పథకాల కింద ఖాతాదారుల కు చేనేత రుణాలు పర్సనల్ లోన్లు అందజేయడం జరిగిందన్నారు తమ ప్రగతి లక్ష్యం రూ 475 కోట్లకు అంచనా అని తెలియజేసారు. ఖాతా దారుల సేవలో 51 సంవత్సరశీ లో విజయవంతం గ్గc అడుగుపెట్టామని అన్నారు. గురు వారం జరిగిన వార్షికోత్సవ వేడుకలలో తమ బ్రాంచ్ సిబ్బంది ఎన్.అమర్ నాథ్, ఏ. శివప్రసాద్, షఫీయుల్లా, విక్టోరియ, వనిత కృష్ణస్వామి,బాబా ఫకృద్దీన్ భార్గవి, హరి ప్రసాద్ రెడ్డి రజియా గన్నే గురు రాఘవేంద్ర శిరీష,అరుంధతి నాగమణి,రాకేష్ మధుసూదన్ హరి తదితరులు పాల్గొన్నారు కాగా దేశ వ్యాప్తంగా 888 బ్రాంచి లు రాష్ట్ర స్థాయిలో 85 బ్రాంచ్ లు ఉన్నాయన్నారు.ఖ

## కదిరికి విచ్చేసిన కర్ణాటక మంత్రి మునియప్ప

స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కే.యస్ షానవాజ్



**అంకుశం న్యూస్ కదిరి,జులై:11** బుధవారం శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానముకు కర్ణాటక మంత్రి మునియప్ప విచ్చేయడం జరిగినది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులుడకదిరి నియోజకవర్గం ఇంచార్జ్ కే.ఎస్ షానవాజ్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టాణ అధ్యక్షుడు అల్లాబకష్,మండల అధ్యక్షులు రామిరెడ్డి, నాగేంద్ర,జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాసీన్, ఫాజిల్,షబ్బీర్, అబ్దుల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడులో100శాతం పింఛన్ల పంపిణీ చేస్తున్నాం

- పాములాయి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేసిన సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 1:** రాప్తాడు నియోజకవర్గంలో క్యాలండర్ లో 1వ తేది డేట్ మారకముందే 100శాతం పింఛన్ల పంపిణీ పూర్తవుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయతీలోని పాములాయి గ్రామంలో ఆమె ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేశారు. అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ పింఛన్లు అందజేశారు. ప్రతి నెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నారా.. ఎవరైనా ఇబ్బంది పెడుతున్నారా వంటి అంశాల గురించి ఆరా తీశారు. తమకు 1వ తేది ఉదయం 10గంటల లోపే ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందజేస్తున్నారని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పేద వర్గాల పట్ల ఈ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని కష్టాలు ఉన్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లను పెంచారన్నారు. అంతే కాకుండా గ్రామంలో కింది స్థాయి నాయకుని దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. త్వరలోనే అర్హులైన వారందరికీ కొత్త పింఛన్లు వస్తాయని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హత ఉండి కూడా తొలగించిన వాటిని కూడా పునరుద్ధరిస్తామని.. ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

## ఇంటింటికి వెళ్లి వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..



**అంకుశం న్యూస్ మడకశిర జూలై.01:** లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.. మడకశిర పట్టణంలోని బుధవారం 15వ వార్డు సదా శివపురం కాలనీ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, లతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి, ప్రజలతో మమేకమయ్యారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి మాట్లాడుతూ:-ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు. ప్రతి పింఛన్ మీ భరోసా, ప్రతి రూపాయి మీ అండ, అని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, మాజీ వైస్ చైర్మన్ వెంకట్ లక్ష్మమ్మ, మాజీ కౌన్సిలర్లు ఉమా శంకర్, బుల్లెట్ శంకర. బాబు.కాపు రామాంజినేయులు. భూతి ఇంచార్జ్ రామాంజి. స్టోర్ డీలర్ మల్లికార్జున. చాకలికుంట మంజునాథ్.కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కదిరి సాధన స్కూల్ బస్సుకు బ్రేక్ ఫెయిల్. త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



**అంకుశం న్యూస్,కదిరి,జులై:1:** శ్రీ సత్యసాయి జిల్లా,కదిరి పరిధిలోని సాధన పాఠశాలకు చెందిన స్కూల్ బస్సుకు సోమవారం ఉదయం బ్రేక్ ఫెయిల్ కావడంతో ప్రమాదం చోటుచేసుకుంది. గొడ్డువెలగల, సాదాలవండ్లపల్లి, టీ పెద్ద తండా,దేవరపల్లి, నిరుకుట్లపల్లి ,ముష్టిపల్లి గ్రామాల విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్తున్న సమయంలో ఉదయం సుమారు 7:50 గంటలకు దేవరపల్లి--విరమల్లయ్యగారి పల్లి సమీపంలో ఈ ఘటన జరిగింది.ఆ సమయంలో బస్సులో మొత్తం 11 మంది విద్యార్థులు ఉన్నారు. అదృష్టవశాత్తూ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. దేవుడి దయతో విద్యార్థులంతా సురక్షితంగా బయటపడడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.ఘటనపై సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ,మంత్రులు



**అంకుశం న్యూస్, పెనుకొండ, జులై:1:** పెనుకొండ పట్టణం తిమ్మాపురం లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ పథకం కింద 100 కోట్ల వ్యయంతో పెనుకొండ మున్సిపాలిటీలో ఇంటింటికి తాగునీటి పథకం కు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి,జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్,మంత్రి సవిత,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మవారిపల్లెలో మంచూరు పుట్టినరోజు వేడుకలు

- ఘనంగా నిర్వహించిన చెరుకూరి రవి కుమార్




**.పోరుమామిళ్ల, జులై 01(అంకుశం పత్రిక) :** బద్వేల్ నియోజకవర్గం టీడీపీ యువనాయకులు చెరుకూరి రవి కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ చైర్మెన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి పుట్టిన రోజు వేడుకలు బుధవారం కమ్మవారిపల్లి టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంచూరు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుస్సుతో కొనసాగుతూ ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో భైరవ ప్రసాద్, కలవకూరి నడిపి వెంకట సుబ్బయ్య, కలవకూరి వెంకట సుబ్బయ్య, చెరుకూరి చంద్రాయుడు, మొగల్ రంతుల్లా శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం..

డా. బి సి. రాయ్ కు ఘనంగా నివాళులు
కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.నరసింహులు




**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 1:** పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో రిటైర్డ్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంకారపు నరసింహులు ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

ఈ సందర్భంగా వారు డాక్టర్ బి సి రాయ్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.సి రాయ్ జననము, మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. వారు మహాత్మా గాంధీతో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. వెస్ట్ బెంగాల్లో ముఖ్యమంత్రిగా సేవలను అందించడం జరిగిందన్నారు. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ కూడా వైద్య వృత్తిని గౌరవిస్తూ వైద్యుల సేవలను గుర్తించుకోవాలని తెలిపారు. డాక్టర్ బి.సి రాయ్ స్ఫూర్తితో వైద్యవృత్తిని కొనసాగిస్తూ వృత్తికి పునర్కితం కావాలని వారు ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ భరోసాతో ప్రతీ గడపలో ఆనందం...

– "మాటలతో కాదు, చేతలతో నమ్మకం గెలుచుకుంటున్నాం"

– విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)





**అంకుశం ప్రతినిధి విజయవాడ, జూలై 1:** పేద, బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ పథకం ద్వారా ప్రతి అర్హుడికి గౌరవప్రదంగా పింఛన్ అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్ రాజా హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు.అనంతరం లబ్ధిదారులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, "ఎన్టీఆర్ భరోసాతో ప్రతి గడపలో ఆనందం,ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నామన్నారు. సంక్షేమం అంటే ప్రచారం కాదనీ,బాధ్యత అని తెలిపారు. ప్రజల చెంతకు చేరినప్పుడే సంక్షేమానికి నిజమైన విలువ ఉంటుంది" అని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, నమ్మకమే తమకు అతిపెద్ద బలమని పేర్కొంటూ, "ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే మా రాజకీయానికి అర్థం అని చెప్పారు.మాటలతో కాదు, చేతలతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నామని పేర్కొన్నారు.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి ఇంటి ముఖంలో చిరునవ్వు తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని చిన్ని స్పష్టం చేశారు. ప్రజల ప్రేమాభిమానాలు తమపై మరింత బాధ్యతను పెంచుతున్నాయన్నారు. "తన పై ఆశీర్వాదం ఉన్నంత వరకు ప్రజాసేవలో నా స్పీడ్ తగ్గదనీ, ప్రజల కోసం ప్రజల మధ్యే ప్రజలతోనే తన ప్రయాణం నిరంతరం కొనసాగుతుందని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీ కేశినేని చిన్ని పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ గడప వద్దకే చేరుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో , వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఢ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు మల్లె ఈశ్వర,రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యాదర్శి ఎండీ ఫతుల్లాహ్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసీ కిరణ్, దుర్గ గుడి ధర్మకర్త మండలి సభ్యులు సుఖాసీ సరిత,శాప్ డైరెక్టర్ సంతోష్,జిల్లా కార్యదర్శి పిళ్ళా శ్రీను, బంక నాగమణి,పశ్చిమ నియోజకవర్గం మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఎండీ అన్సర్,ఐటీడీపీ చైతన్య,కుంచం బాలకృష్ణ,క్లస్టర్ సుబ్బారావు,క్లస్టర్ సుబ్బారెడ్డి, క్లస్టర్ ప్రభు దాస్,కో– క్లస్టర్ గంగాధర్,డివిజన్ ప్రెసిడెంట్లు ఎండీ జాహిద్ ,బెవర జోగేష్,నవిరి మహేష్ ,శ్రీరామ్,మహాబి,మల్లేశ్వరి,చిన్ని ,స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పెద్ద సంఖ్యలో పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆ రోజు సీఎం చంద్రబాబు కృషి.. ఈనాటి సెంట్రల్ యూనివర్శిటీ







– రాష్ట్రపతి, గవర్నర్, మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన సునీత

– పాదయాత్ర గాయాలను ఎమ్మెల్యే సునీతకు చూపించిన మంత్రి లోకేష్

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 1:** అనంతపురంలో చంద్రబాబు నాయుడు కృషి వల్లఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఫలితమే.. ఈ రోజు జిల్లాలో మనకు కనిపిస్తున్న సెంట్రల్ యూనివర్శిటీ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్శిటీ తొలి స్నాతకోత్సవ వేడుకలో ఆమె పాల్గొన్నారు. అంతకుమందు స్నాతకోత్సవానికి వచ్చిన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి జిల్లా నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ తో సమావేశమైన సందర్భంగా ఆయన ఎమ్మెల్యే సునీతతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీద ఉన్న గాయాలను ఆమెకు చూయించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి వచ్చినప్పుడు కార్యకర్తలు షేక్ ఇచ్చినప్పుడు అయిన గాయాలు ఇవి అని చెప్పారు. ఆరోజు ప్రజలు, కార్యకర్తలు చూపించిన అభిమానం ఈ గాయాల రూపంలో జ్ఞాపకంగా నిలిచిపోయాయని లోకేష్ అన్నారు. ఎమ్మెల్యే సునీత కూడా ఆ రోజు స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి స్నాతకోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్శిటీలో ఇంత మంది ప్రముఖుల మధ్య జరిగిన తొలి స్నాతకోత్సవ వేడుకలో తాను భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ లాంటి గొప్ప వ్యక్తులు పాల్గొన్న ఈ స్నాతకోత్సవం జిల్లా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థుల ఆనందం చూస్తుంటే.. చాలా సంతోషం వేసిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత సెంట్రల్ యూనివర్శిటీని అనంతపురం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఆ రోజు ఎన్నిఅడ్డంకులు ఎదురైనా, సౌకర్యాలు లేకపోయినా యూనివర్శిటీకి తొలి అడుగు పడేలా చేశారన్నారు. ఈ రోజు ఇంత పెద్ద యూనివర్శిటీ జిల్లాలో ఉండటం ఇక్కడి యువత అదృష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## అభిమానుల మధ్య బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**అంకుశం న్యూస్, కదిరి,జులై:1:** బుధవారం కదిరి పట్టణం నందు ఏపీ స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్ రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి జన్మదిన వేడుకలు వారి స్వగృహం నందు వారి అభిమానులు, కుల బంధువులు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దుష్యాల్వాతో సత్కరించి పూలమాలలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదిన వేడుకల్లో పలువురు రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు టీడీపీ సీనియర్ నాయకులు ఏపీ స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్ బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి గురించి మాట్లాడుతూ కండక్టర్ స్థాయి నుంచి నేడు అగ్రికల్చర్ డైరెక్టర్ వరకు తాను ఎంతో స్వయంకృషితో ఏదిగారని దయాకర్ణుడు అని అన్నదాత అని విజయలక్ష్మి ఫౌండేషన్ ద్వారా విద్యా,వైద్య ఇతర ఆర్థిక సహాయాలు అందించిన గొప్ప మానవత వాది అని తాను పుట్టిన కులం లో అందరూ కూడా బాగుండాలని కోరుకుంటూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తూఎస్టీ ఏ లక్ష్యంగా రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం స్థాపించి ఎస్టీ పునరుద్ధరనే లక్ష్యంగా ముందుకు పోతున్నా పేదల పెన్నిధి అని బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి ని పలువురు నాయకులు, అభిమానులు, కొనియాడారు.బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి మాట్లాడుతూ తనకి శుభాకాంక్షలు తెలియజేయడానికి రాష్ట్ర నలుములల నుంచి విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు తన ఎదుగుదలకు అన్ని కులాల వారు సహాయ సహకారాలు అందించారు అని అందరికీ రుణపడి ఉంటానని అలాగే మరొక్కసారి ఈ సందర్భంగా వాల్మీకులందరూ కూడా కలిసికట్టుగా ఉండి,ఎస్టీ సాధన తోనే మన భవిష్యత్తు బాగుంటుందని అందరూ కూడా యువత ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు.అన్ని విధాలు అందరికీ అండదండగా ఉంటానని చేతనైన సహాయం ఎప్పుడూ అందిస్తానని క్రిష్ణమూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం నాయకులు దొనికొండ ఆనంద,ముద్దల చిన్న నరసింహులు,కుర్లపల్లి మోహన్,మేకల శివప్రసాద్,ఆత్మకూరు ప్రమీల,మిట్టపల్లి నాగవేణి,కదిరి శాంతమ్మ,మల్లెం అశోక్, కదిరి సురేష్,బుక్కపట్నం హరీష్,నాగేంద్ర, లాయర్ హరి,తిరుపతి నాగరాజు,లాయర్ జయచంద్ర,సుధాకర్, ఇతర కూటమి నాయకులు వాల్మీకి కుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ సందర్శనకు వెళ్తుండగా వైయస్సార్సీపీ నాయకులను అడ్డుకున్న పోలీసు సిబ్బంది.....





**అంకుశం న్యూస్, అనంతపురం, జూన్:1:** పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన, జమ్మలమడుగు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జమ్మలమడుగు పార్టీ కార్యాలయం నుంచి జె ఎస్ డబ్ల్యు స్టీల్ ప్లాంట్ సందర్శనకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. అయితే, ఈ కార్యక్రమానికి వెళ్తున్న నాయకులను, కార్యకర్తలను పోలీసు శాఖ అడ్డుకుంది. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి సాయిరాం థియేటర్ సమీపంలోని డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ , అంజాద్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, రామచంద్ర రెడ్డి, మాజీ ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఎస్ఈసి సభ్యులు గిరిధర్ రెడ్డి , వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జోనల్ అధ్యక్షులు మంజునాథ్ యాదవ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ హయాంలోనూ, అనంతరం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలోనూ జె ఎస్ డబ్ల్యు స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చేపట్టిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు అందించిన సహకారం గురించి ప్రజలకు వివరించారు.

## బిఎల్ఏల సమక్షంలో సర్ ప్రక్రియ మ్యాపింగ్ చేపట్టాలి

వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు డిస్.సురేష్



**అంకుశం న్యూస్ వజ్రకరూర్ జూలై 1:** బిఎల్ఏ ల సమక్షంలో ప్రస్తుతం చేపడుతున్న సర్ సర్వే ప్రక్రియను చేపట్టాలని వజ్రకరూర్ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పేర్కొన్నారు.సోమవారం వజ్రకరూరు మండల తాసిల్దార్ జయశ్రీకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్ సర్వే ప్రక్రియలో బిఎల్ఓ లు మరియు బిఎల్ఏ ల మధ్య సమన్వయం లేకపోవడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.మండలంలోని కొన్ని గ్రామాల్లో బీఎల్ఏలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా బీఎల్ఓలు సర్వే నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేశారు.ఆన్‌లైన్ మ్యాపింగ్ ప్రక్రియను తప్పనిసరిగా బీఎల్ఏల సమక్షంలో నిర్వహించేలా మండలంలోని ప్రతి బీఎల్ఓకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.అదేవిధంగా సర్ సర్వేకు సంబంధించిన రోజువారీ నివేదికను బీఎల్ఏలకు అందుబాటులో ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ ల మండల ఇన్చార్జ్ హబీబ్,పార్టీ జిల్లా సెక్రెటరీ మల్లెల జగదీష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కీష్టా నాయకులు రఘుపతి,ఆది,విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో మంత్రి నారా లోకేష్ కి ఘనస్వాగతం..

– బుధవారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్







**అంకుశం న్యూస్ పుట్టపర్తి జులై 1** :అనంతపురం జిల్లాలో రాష్ట్రపతి పర్యటనలో పాల్గొనేందుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టపర్తికి చేరుకున్నారు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నందు నారా లోకేష్ కి జిల్లా ప్రజా ప్రతినిధులు అధికారులు ఘన స్వాగతం పలికారురాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి తో పాటు రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా విచ్చేశారు. మంత్రి కి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత , హిందూపురం ఎంపీ బికే. పార్థసారథ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్,సింగనమల్ల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పుట్టపర్తి తహశీల్దార్ సంహిత తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

## పుట్టపర్తిలో పెన్షన్ల పంపిణీ పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లి



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి జూలై1:** స్థానిక ప్రశాంతిగ్రాం సచివాలయ పరిధిలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రశాంతిగ్రాం సచివాలయ పరిధికి చెందిన సుభద్ర మైత్ అనే దివ్యాంగ లబ్ధిదారురాలికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారు స్వయంగా 6,000/– ల పెన్షన్ మొత్తాన్ని అందజేశారు. పెన్షన్ అందుకున్న అనంతరం లబ్ధిదారురాలు సుభద్ర మైత్ ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో పెన్షన్లు అందేలా చూడాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, పారదర్శకంగా లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులు,సచివాలయ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంట ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న 22వ వార్డు ఇంచార్జ్ తుమ్మల అర్బాజ్



**అంకుశం న్యూస్,కదిరి,జులై:1:** కదిరి పట్టణం 22వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని డోర్ టు డోర్ ఇండ్ల దగ్గరికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసి రెండేళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధి పాలనపై ప్రజలకు తెలియజేస్తూ అందుతున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్న 22వ వార్డు ఇంచార్జ్ తుమ్మల అర్బాజ్.ఈ కార్యక్రమంలో అర్బాజ్ తో పాటు క్లస్టర్ ఇంచార్జ్ టీ. కలుమున్నీసా,ఇర్ఫాన్, నసీర్,అంజద్,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత ఆధ్వర్యంలో పెన్షన్ ల అందజేత



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 1:** ధర్మవరం నియోజకవర్గం టీడీపి ఇంచార్జి పరిటాల శ్రీరామ్ అదేశాల మేరకు పేదల పింఛన్ లో భాగంగా సత్యసాయి జిల్లా తెలుగు యువత ఆర్గనైసింగ్ సెక్రటరీ ధర్మవరం తిరుమలేష్ ఆధ్వర్యంలో ఈరోజు పింఛన్ డబ్బులు లబ్దిదారులకు అందజేయడం జరిగిందిలిముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలు అందరూ నిజం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## టీడీపీ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన పరిటాల సునీత, ధర్మవరపు మురళి



**రాప్తాడు అంకుశం న్యూస్ జూలై 2:** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అంకితభావం కలిగిన కార్యకర్త బోయ ఆంజనేయులు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం పట్ల గ్రామస్తులు, పార్టీ శ్రేణులు తీవ్ర విషాదం వ్యక్తం చేశారు. . విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, టిడిపి మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి వెంటనే స్పందించి సంతాపం వ్యక్తం చేశారు. తక్షణ ప్రాథమిక అవసరాల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని టిడిపి నాయకులు సంజీవరెడ్డి శేఖర్ సంగాలప్ప తదితర నాయకుల ద్వారా అందించారు. ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

## నేడు గూగూడు కుళ్లాయ స్వామి హుండీ లెక్కింపు

**నార్పల అంకుశం న్యూస్ జూలై 1.** భక్తుల కోరిన కోర్కెలు తీర్చే గూగూడు కొల్లాయ స్వామి హుండీ నేడు లెక్కిస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారిని సాకేతపురం శోభ గూగూడు దేవాలయ కమిటీ చైర్మన్ నాగార్జున కమిటీ సభ్యులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారిని సాకేతపురం శోభ మాట్లాడుతూ గురువారం ఉదయం శ్రీ కుళ్లాయిస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవముల సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండిలు లెక్కింపు జరుగుతుందన్నారు.